## గొప్పవారితో గుసగుసలు-2. చక్రవర్తులు:

# పరశురాముడు

### కీ॥ శే॥ వారణాసి శ్రీనివాసరావు

[మహేంద్రగిరి ర్నానుకుని ప్రవహిస్తూన్న సెలయేరొడ్డున నిసుకపట్టు మీద తన నీడపరచి పుష్పించియున్న అంటుమామిడి గున్న స్కంధానా న్నానుకుని ధ్యానిస్తూన్న నన్ను చూస్తూ ఒక తీవ్రమహావ్యక్తి వచ్చి—]

పరశురాముడు: ఎవడ్రా నీవు? శిష్యుల వేదాధ్యయనంలో నత్యేకాగ్రులమైయున్న మమ్మల్ని పాసించావ్?

నేను: (నమస్కరిస్తూ) స్వామీ, అపరాధం. క్షమించండీ భక్తుణ్ణి. తమరు సావకాశంగా వున్నా రనుకొని ధ్యానించా.

ప: భక్తుడవా? కానివా డెవడు? భక్తులకు శరణిచ్చీయిచ్చి, వార్ని క్షమించిక్షమించి మా ప్రాణాలు విసిగాయ్. సావకాశంగా వున్నా మనుకున్నావ్? మేం సోమర్లంగాము. ఈ పిలుపుకు కారణం?

నే: (స్వగతం) అయ్‌బాబో, ఎట్లాగబ్బా. (ప్రకాశం) చిత్తం. తమరేనాండి పరశురాములు వారు?

ప: కాక మరెవర్రా? ఏవరైనా నే పరశురాము ణ్ణంటే చెప్పు. తుప్పపట్టిన గండ్రగొడ్డలికి పదును పెట్టుకొస్తాం.

నే: చిత్తం. మరెవరూ లేరు. తమరు కొంచెం శాంతించి దయచేయకుంటే, నే నాగగల్నా.

ప: శాంత మేమిటి? అదొక మాట నేర్పింది మాయలోకం. శాంత మెక్కడుంది సృష్టిలో? అందుకనే ఉపనిషత్తు లెప్పుడూ చివరకు "ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః" అంటూంటాయ్. ఇది మా స్వభావమని గ్రహించు.

నే: మహాత్మా, తమ కీ తీండ్ర మెట్లా స్వభావ మైందండీ.

ప: ఆరి మూర్ఖుడా! స్వభావ మంటూంటే యింకా కారణ మెందు కడుగుతావ్?

నే: ఎందుకులేదు. తమరు కేవల వైష్ణవావతారులుకదా, బ్రాహ్మణులుకదా, రాజసతామసోద్రేకమైన యీ తీండ్ర మేమానని మా సందేహం?

ప: 'మా' కూడానా? మా ముందే బహువచనం? అది నీ జన్మజాడ్యం. పోనీ, విష్ణువుకు మటుకు రాజసతామసా లుండకూడదా? సృష్టి సర్వం ఆయన లీలైనపుడు అవసరవశాత్తూ ఆయు నా యా గుణా లగుపించగూడదనా?

నే: అయ్యా, యిది కూడ్ను ఇది కూడదనే మాత్రం వాణ్ణా నేను స్వామీ? ఇన్ని కోట్ల సంవత్సరాలైనా ప్రతివాడూ పరశురాములవారంటే హడలుపోతూంటా రెందుకని స్వామీ, అని అడిగాగాక.

ప: అవతారమే దుష్టసంహారంకోసం. దానికి దగ్గట్టు పుట్టినప్పట్నుంచీ బయల్దేరిన గొడవ ప్రతిదీ కోపాన్ని పెంచేదే గాని ఒక్కటీ శాంతాన్ని సమకూర్చేది కాదు. అందుకని ఒక్కటే స్వభావమన్నాం. తీండ్రమంతల వాళ్లెం దన్నమాట.

నే: చిత్తం స్వామీ. అట్లాగైతే నా మనస్సులో నున్న సందేహం తీర్చడానికి తమర్ని ప్రశ్నించే దెట్లా?

ప: అడగరా: వీరు తీండ్రస్వభావులుగ దాని గమనించి నీ పని జేసుకో.

నే: చిత్తమామాత్ర మభయం జాలు. తమరు చేసిన సంహారమంతా రాజలో కాన్నే నే, వాండ్లంతా దుష్టులెట్లాగైనా రండీ?

ప: కాల చంక్రమణంలో యుగసంధులందు వర్తమానయుగ ధర్మాలు సడలి రాబోయే యుగ ధర్మా లేమాత్రమో పొడసూపుతుంటాయ్. త్రేతాద్వాపరసంధిలో నాయవస్థ కటతించింది. రాజులంతా మదోన్మత్తులై, తమకింటే లేరనే సిద్ధాంతాన్ని నిలబెట్టుకొనబెంచారాన్నట్లు ప్రవర్తించ మొదలెట్టారు. అది భూదేవికే దుర్భరమై మొరపెట్టుకుంటున్నదాన్నట్లు మాకు కల పరిస్థితులవల్ల తోచి మే మవతరించాల్సొచ్చింది.

నే: అ దాండి కార్తవీర్యార్జున చక్రవర్తి యపరాధం?

ప: కాకేమిటి? మా తండ్రి మహాముని కాబట్టి సిర్లిప్తుడు అయినా ఆశ్రమాతిథికారని ఆతిథ్యవి ధీయనకు దప్పదుకదాని కలవారు హోమధేనువును కటాక్షించిరి. ప్రభువుకదాని వచ్చిన తమకు తమవారికి దానివలన ఆతిథ్యం నడిపె. ఏదో బ్రాహ్మణుడు తపస్సంపదచేత సముపార్జించిన వస్తువుకదాన కొక దాన్నే కావాలండ మెందుకు? ఆయు నీయ నన్నప్పు డూరకోక దాన్ని పట్టితెండ్రాండ మెందుకు తన కింకర్లను? వారా యాజ్ఞను శిరసావహించి నెరవేర్చడ మెందుకు? కాబట్టి మాకు లేంది ప్రజల్లో నెట్లాటి వారికైనా ఉండకూడదు, ఉన్నట్లైతే దాన్ని గ్రహించడ మపహరించడంగా దేనుకున్నా డన్నమాట ఆ చక్రవర్తి. నేడా వైంది: రేపు భార్యే అవుతుందేమో? మానవస్వభావ మెప్పుడూ తప్పుదారిసందులే వెదుకుతూంటుంది. ఈ రాజు సార్వభౌముడు చేశాడుకదాని రేపు ప్రతి చిల్లరాజూ ప్రారంభిస్తాడు. అట్లాటప్పుడు సంఘానికి నిలక డేది? శాం తేది?

నే: అందుకనాండి తమరు తీండ్రించింది?

ప: అయినా, మే మప్పుడే తీండ్రించామా? ఆయన మాహిష్మతి చేరకముందే వేగ గమనంతో బోయి తనదారి కడ్డు నిల్చున్నాం: మమ్మల్ని చూచైనా విడిపించడాని. విడిపించెండాముసే తాను పెద్దవాణ్ణని "బాలుడు వెర్రి వాడని" ఏమేమో ప్రేలి యుద్ధసన్నాహం జేసాడు. ఆ దుష్టత్వాన్ని నాశనం చేయొద్దూ?

నే: చిత్తం. ఆయునకొడుకులు...

ప: (మరీ తీండ్రిస్తూ) వాండ్ల పేరెత్తకుమంట! వాండ్ల మాటెవరెత్తినా మాకు విపరీతా వేశ మొస్తుంది! ఆ కచ్చ మనస్సులో నుంటే తమ తండ్రినిజంపిన నన్ను సాధించాలిగాని యే అభంశుభ మెరగని మా తండ్రిని నే నింటలేనప్పుడు చంపి, శిరశ్ఛేదంజేసి, శిరాన్ని తీసుకునిపోతారా, దహనకర్మగ్గూడా వీలులేకుండా చెయ్యడానికి?

నే: అందుకనే తమరు వెంటనంటి తరిమి, నగరొచ్చి ఒకొక్కర్ని ఖండించా రనుకోండి. వాండ్లు జేసిందానికి క్షత్రియులందరి మీదా పగెందుకండీ?

ప: ఇట్లాటి కుంటిశంకలే మాకు మంట: నీకు బుద్ధిలేదూ, ఆలోచన్లేదా? ఓరి మూర్ఖుడా, సామ్రాట్టులే యిట్లా జేసారంటే మిగతావాండ్లంతా చెలరేగ రట్రా—వాండ్ల కడలుపుట్టేట్టు చేయకుంటే?

నే: అట్లా కొందర్నొక్కసారి చేస్తే చాల్దా—చలపట్టి యిరవైయొక్కసార్లు సంహరించకుంటే.

ప: (కొంచెం విచారించి) అదా! ఆ, జ్ఞప్తికి తెచ్చావ్ ఇరవైయొక్క సార్లని—అదా. అది మా అమ్మగారి సూచన.

నే: అంటే అన్నిమార్లు వాండ్లందర్నీ సంహరిస్తేగాని తమ భర్త మరణానికి దగిన ప్రతిక్రియ కాదని వా రన్నారా?

ప: అనలే దనుకో—తండ్రి దుర్మరణ వార్త అంతరాత్మ చూచాయగా గ్రహించగానే అరణ్యంనుండి మేం తిరిగివచ్చేసరికి మా యమ్మగారు శిరంలేని కళేబరం ప్రక్కబడి వాపోవుచూ ఇరవైయొక్కమారు శిరం మోదుకున్నారు. ఎన్నిమార్లీతల్లి శిరం బాదుకుందో అన్నిమార్లీ రాజలోక సంహారం చేయాలని లోప లనుకున్నాం.

నే: అదేం న్యాయ మండీ?

ప: (మరల తీండ్రించి) అదుగో, మళ్లీ ఆరంభించావ్ ధర్మపన్నాల్జదవడం! నాకు నీవా న్యాయం నేర్పేవాడవ్! మీ కాలంవాండ్లందరికీ యీ జాడ్యముంది. ఛీ యెందుకో అని గాని, మళ్ళీ ఒక్కసారి సంహారానికి నడుంగడ్తే బాగుంటుందనిపిస్తూంది! ఈసారి దుర్వివమర్శక సంహారానికి!

నే: తమ కోపం మెచ్చిపోతుందని లోకం న్యాయం మాట్లాడుకోకుండా వుంటుందాండి?

ప: చాక్నేమైనా యేడ్చుకోమను, వెధవ లోకాన్ని; మా యెదటంటే కాచేదిలేదు.

నే: నే నెదటే అంటూ చంపితే చంపారు—అదేం న్యాయమండీ?

ప: ఇక్కో! మొత్తానికి తగినాన్నే ప్రయోగించింది మా సరస్వతి. పట్టి మొండివాడవేం? అదేం న్యాయ మంటా వేమిటి? న్యాయం గాకేమిటి? మా తల్లి మా తండ్రి కళేబరంమీదబడి యెన్నిసార్లు తల మోదుకుందో అన్నిసార్లు క్షత్రియకాంతలంతా మోదుకోవడం న్యాయమని అట్లా చేసా. సరేనా?

నే: క్షత్రియకాంత లంతానా? కార్తవీర్యార్జునుని కోడళ్లైతే న్యాయంగాని! అన్యాయంగా క్షత్రియులందరి మీదా పడడ మెందుకండీ? వాండ్లంతా విలపించేటు చేయడ మెందుకండీ?

ప: ఒరేవ్, నీతో మహాబా ధొచ్చిందే! క్షత్రియులో కానికంతా బుద్ధి రావడానికి.

నే: బుద్ధి రావడానిగ్గాదు, మిమ్మల్ని నేవారు లేరుగాని. పోనీండి, కన్నతల్లినీ, అన్నల్నూ చంపడ మెందుకండీ!

ప: (పండ్లు పట పట గొరుకుచు) ఒరేవ్, ని న్నేం జేసినా పాపం లేదురా! అన్నీ సంకటమైన శంకల్జేసుంటావ్. ఓరి అభాజకుడా, తండ్రి అజ్ఞరా, తండ్రి అజ్ఞ!

నే: ఆ అజ్ఞ యిచ్చ్వడాని కాయనకూ, దాన్ని నెరవేర్చడానికి మీకూ పరిపోయింది! ఒక తండ్రి కొడుకును బిలిచి నాయనా, ఊరంతా తగలబెట్టమంటాడు, పెట్టాల్సిందే?

ప: మళ్ళీ నిముషంలో నా ఊర్నంతా కట్టించగల డన్న నమ్మకముంటే తగలబెట్టకూడదూ? మీ కెట్లా గర్థ మాతుందిరా, శ్రద్ధానికీ మీనమేషా లెంచేవాండ్లకు: పితృాజ్ఞ, దానిపాలనలోనున్న ధర్మం మీ కర్థమాతుందా?

నే: పోనీండి, పాపం మీ అమ్మగారు చేసిన మహాపాతక మేమిటి? నది కెళ్లారు? అక్కడెవరో జలక్రీడ లాడుచున్నారు? తమకు లేని సుఖంగదా. కాసేపు నిల్చుని చూచారు. అదేమో యోగదృష్టితో గనిపెట్టారు. ఆమె మనస్సులో దూరి అక్కడివాంఛను త్రవ్వేత్తారు. అక్కణ్ణుంచి చంపమన్నారు? అంతకంటే పెండ్లి చేసుకున్నప్పుడే ఆమెగారి కండ్లు పొడిచేస్తే పోయేదిగా?

ప: ఏమో; మా తండ్రి వార్నంతా బ్రతికించగలరని నమ్మి అంత పని చేసాం.

నే: మీకు చేతు లెట్లా వచ్చాయండీ? మొత్తానికి క్షత్రియ రక్తపు సారుకు పోనిచ్చారుగారు?

ప: (పండ్లు బిగబట్టి) ఒరేవ్, ఒళ్లెరిగి మాట్లాడు!

నే: ఇకనంతే, లాకపోతే యేముంది? క్షత్రియత్వం గాకపోయి బ్రహ్మత్వమే అయితే అట్లా చేయుగలరా? శమంతపంచకంలో తొమ్మిది మడుగుల్జేసి వాట్ని క్షత్రియరక్తంతో నింపి తండ్రికి తర్పణా లియ్యగలరా!

ప: అబ్బబ్బా, సరస్వతి యేమఘోరిస్తుందో అని ఆగాల్సొచ్చింది.

నే: ఎందుకైనా ఆగండి. అన్నీ అట్లా వుంచండి. శ్రీరాములవారిమీద దండెత్తడ మెందుకండీ? ధనుస్సు నెక్కుపెట్టమన్న జనకుడు బాగానే వున్నాడూ? ఆయ న్నేమనరు? పాతబడ్డ విల్లు విరిగితే విరిచారని ఆ బాలుడిమీద విరుచుకుబడ్డారు?

ప: ఒరేవ్, మాకు దుర్భరంగా ప్రసంగిస్తున్నావ్. చేతిలో వి ల్లెక్కుబెట్టమన్న జనకుడి కావిల్లెక్కుబెడితే ఆగుతుందో ఆగదో తెలీదు. విరిగిపోతుందంటే యెక్కుపెట్ట మంటాడా! ఎక్కుపెట్టమన్నాడుకదా, ఎక్కుపెట్టడమేయేం కర్మం, విరగ్గొట్టి మన శక్తి చూపిద్దా మనుకున్నాడు రాముడు! ఇంకా అతనిమీదికి దండెత్తడ మెందు కంటావేం? మా గురువుగారి విల్లును చొప్పదంటులాగ విరిస్తే?!

నే: దాని పర్యవసాన మేమైందండీ?

ప: అద్గో, సాగించావ్ కొంటెతనం? ఏమైందో నీకు తెలీదేం? ఆతనికీ మనకూ భేదమేమి టని సర్దుకున్నాం: సరేనా?

నే: ఆహా, ఏం సర్దుబాటుగా మట్లాడ్తారండీ! మీసాలు మన్ను......

ప: ఒరేవ్ ఘంరా, ఒళ్లెరిగి మాట్లాడ్రా.

నే: పోనీండి నా కెందుకు. క్షత్రియులంతా దుర్మార్గులైతే వాండ్ల హతమార్చామన్నారే తమరు, వాండ్లు మళ్ళీ దుర్మార్గులు కాకూడదండీ? తమరు సర్వజ్ఞులుకదా అట్లా కాకుండా చెయ్యలాకపొయ్యారాండీ?

ప: ఇందాకట్నుంచి మా స్వవిషయాలు, రాజకీయాలు న్యాయాన్యాయాలు మాట్లాడావ్; ఇప్పుడు వేదాంతంలో దిగావ్! సర్వజ్ఞులమే ననుకో; వారు దుర్మార్గులుకాకుండా చెయ్యాల్సిన పని మా కెందుకు—ప్రతి జీవుడికీ యుక్తాయుక్తవిచక్షణాశక్తి కొంతవరకు స్వతంత్రప్రవర్తన కవకాశం గలిగించిం తర్వాత? రాజులంతా యేం పసిపిల్లలా? మనకు తగిం దిది, తగందిది అని యెరగరూ? దాంతో తమ ప్రవర్తనను మలచుకోలేరు?

నే: మలచుకోరు. అప్పుడు యథాస్థితికి లోపంలాక పోవచ్చుగా: మళ్లీ దుర్మార్గం ప్రబలవచ్చుగా?

ప: అప్పుడు మేం మళ్ళీ వచ్చి దాన్నంతా దించవచ్చుగా? మాకు మటు కేదో చెయ్యడానికి పనుండొద్దూ?

నే: చిత్తం. తమరు చాలామందికి విద్య నేర్పిన ట్లున్నారు.

ప: చాలామంది కేమిటి? చెప్పి చెప్పి ప్రాణం విసిగిపోయింది. చివర కా వున్న అస్త్రాలన్నీ కట్టగట్టి యెవరికో యిచ్చాం. అప్పట్నుంచి కొంచెం విశ్రాంతి కలిగింది.

నే: తమ శిష్యు లందర్లో గట్టివా రెవరండీ?

ప: ఎవరేమిటి? గట్టివాడు కానివా డెవడు? అంతా గట్టివారే.


(16 వ పేజీ చూడుడు).

భారతప్రశస్తి




స్త్రీల ఆరోగ్య భాగ్యానికి
లోధ్ర
కేసరికుటీరం లిమిటెడ్, మద్రాస్
బరిస్సా, నైజామ్‌డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు, తమిళనాడులకు ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
రంపురం, సికింద్రాబాదు, బెజవాడ, మధుర.

సాహిత్యమీమాంస:



# అభ్యుదయ సాహిత్యము

శ్రీ పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి

అభ్యుదయ సాహిత్యమను పేరుతో భారత దేశములోని అన్ని భాషలలోను నేడు అభ్యుదయరచయితలు బయలుదేరినారు. కాని ఒక రచయిత ఎప్పుడు అభ్యుదయరచయిత కాగలడో, ఏవిధముగా కాగలడో, కొంత విమర్శింపదగిన విషయము. మానవుడు అన్ని వేళల అభ్యుదయమును వాంఛించువాడే. వర్తమాన సమయమున నేదో కొరత గలదని, దానిని పోగొట్టుకొనవలెనని యత్నము చేయువారందరు నభ్యుదయమును వాంఛించువారే. ఇది సర్వసామాన్యముగా మానవులందరకు గల తుల్యగుణమే. ఐనను "మేమభ్యుదయరచయితల"మని చెప్పికొనువారి కిట్లేల పల్కుకొనవలెనో తెలియరాదు. వీరను ప్రాచీన కవులను అభ్యుదయ రచయితలనరెల్లరా!

మహాకవి కాళిదాసు రచించిన అభిజ్ఞాన శాకుంతలమును చూచి గొయిథే నర్తించినాడు; నేటికిని ప్రపంచ సాహిత్యమున నీ నాటకము ఉత్తమోత్తమమని పేర్కొనబడుచున్నది. నేటి వరకు దీనిని మించిన నాటకము రాలేదు. అట్టి మహాకవి కాళిదాసు అభ్యుదయ రచయిత కాగలడా? "అభ్యుదయ రచయితను కావలె"నని ఈ మహాకవి వాంఛించి, శ్రమజెందినాడా? విక్రమాదిత్యుని పాలన నిరంకుశమని, ప్రజాస్వాతంత్ర్యమును రాజు నశింపజేసినాడని తీర్మానములను ప్రతిపాదించినాడా?

"ప్రవర్తతాం ప్రకృతిహితాయ పార్థివః" అని శాకుంతలమును పూర్తిచేసినాడు! ప్రజాహితము గోరి రాజు ప్రవర్తించవలెనని కోరిన మాట వాస్తవమే. కాని రాజుల నసూయించ కొనలేదు. ప్రజలను, ప్రజాస్వాతంత్ర్యమును విస్మరించలేదు. అగ్నిమిత్రుడు రాజుగానుండగా కోరవలసినదేమియు లేదని మాళవికను పూర్తిచేసినాడు. రఘువంశీయులు ప్రజాహితమునే వాంఛించినారని చెప్పినాడు. కాగా కాళిదాసు అభ్యుదయ రచయిత కాడని చెప్పగలమా? ప్రాచీన కావ్యమైనంతమాత్రమున సాధువని, నవీన మైనంతనే దుష్టమనీ అనరాదని చెప్పుచు సత్పురుషులను, విద్వాంసులను, కావ్యమును విమర్శించవలసినదిగా కోరికొనినాడు. విద్వాంసులు తృప్తిపడువంతవరకు తన ప్రయోగవిజ్ఞానమున తనకే విశ్వాసము లేదని చెప్పకొనినాడు.

ఇక షేక్స్పియర్ మహాకవి అభ్యుదయ రచయిత కాగలడా? మాస్కోలోని బోల్షోయి థియేటరులో నేడు కూడా సామాజికు లుఱ్ఱూతలూగుచు షేక్స్పియరు నాటకముల నానందించుట కలదు. ఇతని నాటకాలలో ఎలిజబెత్, జేమ్సుల పొగడ్త కలదు. రాచరికమును చక్కగా పోషించినాడు. ఆర్థిక విషయములను వదలి, మానవుల చిత్తవృత్తులే ముఖ్యము అని, వానినే ప్రధాన విషయముగా గ్రహించినాడు. ఇదేవిధముగాగాని, ఇంతకన్న హీనముగాగాని, ఎవరైనా మంచి నాటకములను వ్రాయగలరు. కాని అభ్యుదయనాటకము లెట్లుండునో తెలియదు. షేక్స్పియర్ మొదలగువారివి అభ్యుదయ రచనలు కాకపోయినను, మాస్కోలో ప్రదర్శింపబడుచున్నను, ఇట్టివారిని అభ్యుదయ రచయితలుగా నేటి ఈ నామధారులు స్వీకరించగలరా? వీరు తమ సంఘములో సభ్యులనుగా కాళిదాసాదులను చేర్చుకొనలేరు. అనగా నసేక మహాకవులకీ సంఘములో తావు లేనేలేదు.

రష్యాదేశపు నవలారచయితలలో నేగాక, ప్రపంచరచయితలలో సహితము ప్రథమశ్రేణివాడగు డోస్టోవిస్కీ అభ్యుదయ రచయితగా పేర్కొనబడవచ్చునా? డోస్టోవిస్కీ ఈనాటి రష్యా జార్ కొక లేఖ వ్రాసి, తన్మూలముగా కార్మిక కర్షకుల సానుభూతికి దూరమైన మాట జగద్విదితమే. రష్యా కవిత్వ వీథులలో నూతన మార్గమును జూపిన పుష్కిన్ సహితము ఇట్లే ప్రవర్తించుటచే, అభ్యుదయ రచత కాజాలడు. కాని ప్రతి సంవత్సరము అతని వార్షికజయంతులను రష్యాప్రభుత్వ మేల జరుపుచున్నదో తెలియదు. రష్యాప్రభుత్వ మీ విధముగా అభ్యుదయ రచయితలను జారవిడుచుచున్నదా యేమి యను సందేహము రాక మానదు. సోవియెట్ రచయితల సభలో నొకసారి స్టాలిన్ ప్రస్తావించుచు నీ విధముగా పల్కినాడట: "మీకు స్వాత్మాభిమానము మిక్కుటముగా నున్నది. కాని మీ రచనలు తృప్తికరముగా లేవు. నే చదువునట్లుగా, శ్రద్ధతో, నియముగా మీరుకూడా షేక్స్పియర్ గ్రంథముల నేల చదువరు? తద్ద్వారా మీ రచనయైనా అభివృద్ధి నందగలదు." ఈ వాక్యములు చాలు. నిజమైన అభ్యుదయ రచన యేదో రాజ్యకార్యనిమగ్నుడగు స్టాలినుకు తెలిసినంతైనా మనకు తెలసిన, మన సాహిత్యములు, సాహిత్య విమర్శలు బాగుపడగలవు.

ఈ అభ్యుదయ రచయితల కార్యక్రమము చాలా విపరీతముగా నున్నది. ఈ మధ్యనే "భారతీయప్రభుత్వము ప్రజాస్వాతంత్ర్యమును అణగద్రొక్కుచున్నది" అని వీరు తీర్మానించినారు. ఇది సాహిత్య ప్రణాళికలో వీరికి ప్రథమసూత్రమో, ముఖ్యసూత్రమో! ఉత్తర భారతమున సమకూడిన వీరు మన ప్రభుత్వము యొక్క విదేశాంగవిధానమును కూడ విమర్శించుచు నొక తీర్మానమును తీసికొనివచ్చిన చాలా బాగుండెడిది. ఇట్లే వర్తకవ్యాపారములపై మరొక తీర్మానమవసరము. న్యాయశాఖ అభ్యుదయవంతము లగు తీర్పులను చెప్పవలెననికూడా వీరు తీర్మానించిన ఇంకా బాగుండెడిది. అనగా నేటి అభ్యుదయ రచయితలకు సాహిత్య మక్కరలేదు. కేవలము రాజకీయవాదులు, స్వప్రయోజనాపేక్షతో, నూతన నామమును ధరించి బయలుదేరినారని తేలకమానదు.

రష్యాలో ప్రసిద్ధపండితులు మహాభారతము ననువదించుచున్నారు. ప్రాచీన సంస్కృత సాహిత్యములోని శ్రేష్ఠగ్రంథముల ననువదించుచున్నారు. మన అభ్యుదయ రచయితలకు వీనిలో అభ్యుదయము కన్పించకపోయినను, రష్యాలోనివిజ్ఞుల కివి అభ్యుదయ రచనలే యని స్పష్టము కాకపోదు అనగా అభ్యుదయ శబ్దము సాహిత్య విశేషణమైనపుడు, కేవలభౌతికాభ్యుదయము కాని, కేవల అర్థికాభ్యుదయము కాని అర్థముగా చెప్పకొనరాదు. భౌతికమానసిక శక్తులకు సమన్వయమును కూర్చి, మనోవికాసమును, ఉత్తేజనమును చేకూర్పగలిగిన సాహిత్యమే అభ్యుదయసాహిత్యము. పరదేశాక్రాంతమైన భారత భూమిలో, నడుముకట్టి నిలబడదగిన ధీరుడు లేకపోయినాడని ద్రౌపదిద్వారా భారవి మహాకవి ఆక్రోశించినాడు దీనితో గుప్త సామ్రాజ్యము అవిర్భవించినది. కేవలము వాచ్యముగా ప్రభుత్వమును కవితలో తూలనాడినంతమాత్రమున సాహిత్యము కానేరదనుటకీ యుదాహరణము చాలును.

ఈ అభ్యుదయముయొక్క రహస్య మెరింగిన ప్రాచీన భారతీయాలంకారికులు "విశ్వశ్రేయః కావ్యం" అనినారు. విశ్వశ్రేయస్సుమాత్రమే మానవప్రవృత్తికి పరమావధి, ఉద్దిష్టవిషయము. విశ్వశ్రేయస్సు ఆధ్యాత్మికము. ఈ ఆధ్యాత్మిక ప్రతీతిలోనే భౌతికజగత్తు అంతర్లీనమై అర్థవంతము కాగలదు. షేక్స్పియర్ మహాకవి యొక్క విషాదాంత నాటకములలోన, మహాకవి కాళిదాసరచనలలోను, మహాభారతమున, నిట్టిదే కానవచ్చుటచే, రష్యాలో సహిత మీకవులు వీరి కావ్యములు చక్కగ నాస్వదింపబడుచున్నవి.

---

# పశువుల దివాణం

(7 వ పేజీ తరువాయి)

ఎలకలు నేస్తాలన్నట్టు ఓట్లవల్ల నిర్ధారణైంది. నేస్తాలు కావన్నట్టు నాల్గుజంతువులు వ్యతిరేకంగా ఓట్లు వేశాయి. అవి—యూడు కుక్కలూ, పిల్లీ. కాని తర్వాత ఆ నాలుగూ కూడా అటూ ఇటూ వోట్లు వేసినట్లు తేలింది.

మళ్లా ముసలిపంది ఉపన్యసించడం ప్రారంభించింది:

"నేస్తాలూ! ఇంక నేను చెప్పవలసింది అట్టేలేదు. మళ్లా హెచ్చరిస్తున్నా: మానవుని యెడల శత్రుత్వం వహించి ఉండవలసిన విధి మీది. ద్విపాదులు ఎవరైనాసరే, మనకి శత్రువులు. చతుష్పాదులు, లేక రెక్కలున్నవి మన నేస్తాలు. మానవునిపై దాడిసలిపినప్పుడు మనం మాత్రం, అతని యుద్ధరీతిని అనుసరించకూడదు. మానవుల యుద్ధానికీ, మన యుద్ధానికీ పోలికే ఉండకూడదు. అతనిని జయించినతర్వాత అతని దౌర్భాగ్యాలను మనం అలవరచుకోకూడదు. ఏ జంతువుకూడా గృహంలో నివసించకూడదు; తల్పంమీద పరుండకూడదు. దుస్తులు వేసుకోకూడదు, మద్యపానం చేయకూడదు; పొగ కుట్టకూడదు; డబ్బు ముట్టకూడదు; మానవులతో వర్తకం చేయకూడదు. మానవుని ఆచార వ్యవహారాలన్నీ చెడుగుకి దారితీస్తాయి. అన్నిటికంటే, ఏజంతువూ తనతోటి జంతువుమీద నిరంకుశత్వం వహించకూడదు. బలమైందవనీయండి, దుర్బలమైందవనీయండి, తెలివికలదవనీయండి, తెలివిలేని దవనీయండి—మనమందరం సోదరులమే! సౌభ్రాతృత్వం అలవరచుకోండి. ఏజంతువూ, ఏ ఇతరజంతువునీ చంపకూడదు. సమస్తజంతువులూ సమానములు.

"ఇంక రాత్రి కన్న కలనుగురించి చెపుతాను వినండి. మానవుడంతరించిన తర్వాత ప్రపంచకం ఏరీతి నంటుందో కలగన్నాను. చాలా కాలంక్రితమే మరిచిపోయిన ఒక విషయాన్ని జ్ఞప్తికి తెచ్చుకుందుకు, కన్న కల చాలా ఉపయోగపడింది. నా చిన్నతనంలో మా అమ్మ, తత్తిమ్మపందులూ కలిసి, ఒక పాట పాడేవి. మొదటి మూడు చరణాలూ, రాగంతప్ప, వాళ్లకికూడా ఆపాట సాంతంగా వచ్చేదికాదు. చిన్నప్పుడు, మా అమ్మ, వాళ్ళతోపాటు నేనూ ఆ పాట పాడేదాన్ని. కాని వయస్సు మీరుతూన్నకొద్దీ ఆ వచ్చినంతపాట కూడా మరిచిపోయాను. కాని, నిన్నరాత్రి హఠాత్తుగా ఆ కలతోపాటు ఆ పాటకూడా జ్ఞాపకానికొచ్చింది. మాటలు గుర్తుకొచ్చాయంటే నమ్మండి! కొన్ని తరాలక్రితం జంతువులకి కూడా భాష ఉండేదికాని ఈ జీవపరిణామంలో మాటలు పోగొట్టుకొని మూగజీవాలమైపోయాము. ఆ పాట ఇప్పుడు పాడుతాను. ముసలితనంచేత నా గొంతు బాగుండకపోవచ్చును ఐనాసరే, మీకా రాగం నేర్పుతాను. అప్పుడు మీరంతా కలసి గొంతెత్తి శ్రావ్యంగా పాడుకొందురుగాని. ఆ పాటపేరు మూగజీవాలు."

ముసలిపంది గొంతు సవరించుకుని పాడడం మొదలెట్టింది. బొంగురుగా, అంత శ్రవ్యంగా లేకపోయినా, ఆ పాట జంతువులలో ఉత్తేజం గలిగించింది.

"ముల్లోకములలోని
మూగజీవకులార!
మనిసిదాస్యము వీడి
ముందు నడువగ రండు!
నేడొ రేపో నరుడు
నాశనమ్మౌతాడు
నాడు నాడుల భూమి
మన వశమ్మౌతాది!—
పడిన కష్టముపోవు
నిండు మన కడుపెల్ల
పాడిపంటల కొరత
వచ్చి నిల్వదు చెంత!
జీవకోటిలో లేవు
జాతిమతవర్గాలు
స్వేచ్ఛగా జీవించ
సమయ మరుదెంచె!—"

ముసలిపంది పాట పాడుతూండగానే సమావేశమైన జంతువులన్నీ వీరావేశంతో లేచి నిలబడ్డాయి. అధ్యక్షుడు పాటపాడడం ఆపగానే, పశువులసావిడి కప్పు యెగిరిపోయేలా, ఏకకంఠంతో జంతువులన్నీ పాటపాడడం మొదలెట్టాయి.

జంతువుల గానం విని ముసలి రత్తయ్య నిద్రనుంచి ఉలిక్కిపడిలేచి, నక్క మన్నా కోళ్ళని తినేందుకు లోపల దూరిందేమోనని కర్ర పుచ్చుకు బైల్దేరాడు. రత్తయ్య వస్తూండడం చూసి, జంతువులన్నీ ఎవరి స్థానాలకవి పోయి నిద్రపోయాయి.

---

# పరశురాముడు

(10వ పేజీ తరువాయి)

నే: భీష్ములవారూ......

ప: అద్గో మళ్ళీ—ఏకో అడిగిన ట్లనగడం జాన్లో నేదో మథ్యం. విప్పిచూస్తే నాకష్టం తోచేది. భీష్ములవారు—సరే యేం? అతని సంగతేంటకూ ప్రత్యేకించి?

నే: అబ్బే యేమీ లేదు. గట్టివారేనా అని.

ప: అరి పలవా! అతడు గట్టివాడో, కాడో యెరగవ్, జగద్విశ్రుత కీర్తివంతుణ్ణి! మమ్మల్నే దీటుగా ధిక్కరించగలిగిన వాణ్ణి?

నే: దీటుగానంటే!

ప: అంటే నీ మొగం. (మొగముటు తిప్పును)

నే: ఆ పోరాటం—

ప: ఆ, యెందుకొచ్చిందో కావాలి—ఏమీ యెరగన ట్లడగాలి! ఆడ దొచ్చి మొత్తుకుంటే, ఆ మొపతుం వహించడం న్యాయంగదా అనుకున్నామని మే మనాలి! మా మాటతడు పాటించకుంటే శుంఠంతానికి దిగా మనా! పై సంగతంతా చెప్పించాలి! నాయనా, నీ కిట్లాటి చర్చవల్ల ప్రయోజన మేమిటోయ్! నూరను, వెయ్యను—మా శక్తి, కీర్తి యెక్కడికీ పోవు.

నే: వాస్తవం. కానీండి, ఆ కర్ణున్నట్లా చేశా రేమండీ పాపం?

ప: పాపమా? వాడు చేసిం దేం పని? బ్రాహ్మణ్ణని యెందుకు చెప్పకున్నాడు?

నే: ఏదో చదువొస్తుందికదా ని. మీరు శూద్రులకు చెప్పరుగా?

ప: ఔనమా నియమ మది. మే మేం వాణ్ణి రమ్మని బతిమాలామా? ఆ నియమం లేనివాడి దగ్గరకే వెళ్ళకపొయ్యాడూ? అబద్ధమాడి చేరడమేం? అది మోసం చేయడంగాదూ? స్వార్థం కోసం మోసంజేయడం న్యాయ మంటావా?

నే: తెలిసింతర్వాత మీ అతలకి పొమ్మనక శాపంగూడా యెంగుకు.

ప: (పండ్లు బిగపట్టి) ఓరి దద్దమ్మా, ఊరికే పంపిస్తే యేమైనట్లురా? వాడికి చుట్టు తగలక్కర్లేదురా!! దేనికోసం వచ్చాడో, మోసం జేసి దేన్ని నేర్చాడో అది నిష్ప్రయోజనమైతే న్యాయం జరుగుతుంది. అందుక నట్లా చేశాం. సరేనా?

నే: అదాండీ చిత్తం. తమరు ఈశ్వరుని దగ్గ రభ్యసించారాండి విలువిద్య?

ప: (చివాలున లేచి) ఇదుగో, ఎందుకీ ప్రశ్న? ఎవరిదగ్గరో నేర్చాం. మా పనంతైంది. నీ విట్లాగే ఉండేకొద్దీ ఏదో అడుగుతూంటావ్. శిష్యుల పాఠ మేమైందో, వస్తే మంచిది.

నే: (ఆశ్చర్యంతో) ఔరా కార్తవీర్యార్జును డంది నిజమే? ఈయ నుగ్రాముడే.

(నిష్క్రమణ.

గనోక్వెన్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి